మగాడ్ని
రెచ్చగొడితే
ఎలా వుంటాడని
తెలుసుకోవడానికి
ప్రయోగమా?

# రాందేవ్ కథ

## ఇదేం ఎక్స్‌పెరిమెంట్

శివరావుకు ఉత్తరం వచ్చింది.

భీమారావు వ్రాశాడు బుందేక ఖండ్ నుంచి. శివరావుకు ఇంటర్లో క్లాస్‌మేట్. కాలేజీ ప్రెసిడెంటుగా అయిదు సంవత్సరాలు పనిచేశాడు. ఆఖరి సంవత్సరం ఓ దొమ్మి కేసులో ఇరుక్కున్నాడు. చావు తప్పి కన్నులొట్టపోయినంత పనైంది ఆ కేసులోంచి తప్పుకునేందుకు. అప్పుడే బుందేప్ ఖండ్ పారిపోయాడు.

మూడేళ్ళ తర్వాత ఉత్తరం వ్రాశాడు.

''ఒరే! శివ్విగా! నేను, నా భార్య మీ ఇంటికి వస్తున్నాం. నా పని మీద కాదు. తన పనిమీదే! ఏమిటో నాకూ తెలీదు? అక్కడో పది రోజులుంటాం!

### ఇల్లు భ్రీమాప్

శివరావుది మూడు గదుల ఇల్లు. పోపుల పెట్టెలా కాకుండా అగ్గిపెట్టెలా నిలువునా వుంది ఇల్లు. ముందు డ్రాయింగు రూము. రెండోది బెడ్రూం. మూడు, వంటిల్లు కం స్టోర్ రూం. భీమారావుకు అతని భార్యకు మొదటి రెండు గదులు వదిలేసి, వంటింట్లోనే ఈ పదిరోజులు గడిపేయాలని నిర్ణయించుకున్నాడు శివరావు.

రాణి చెంబులో రెండు శెనగ గింజలేసి పరగడుపున త్రాగి, దంత ధావనం అయిన తర్వాత ఒక అరగంట స్నానం చేసి, మరో గంట పూజచేసి, ఓ కప్పు హార్లిక్స్ తాగి ఆఫీసుకు బయలుదేరుతాడు శివరావు. ఈ క్రమంలో ఏది లేకపోయినా, దేని సమయమైనా తగ్గినా మహా బాధపడిపోతాడు. హోటల్లో తినే అలవాటు



ఖేదు. ఇంటికొచ్చి మరోమారు స్నానం చేసి వంటచేసుకు తింటాడు.

సాఫీగా సాగిపోతున్న శివరావు జీవితంలో ప్రణయ ఝుంఝూమారుతం వీచబోతున్నట్టు, అతనూహించలేదు.

మర్నాడుదయం రైల్లో దిగారు భీమారావూ, భార్య. భీమారావు ఎత్తుగా లావుగా, బొద్దు మీసాలతో ఎనుబోతులా

వుంటే, అతని భార్య దీనికి విరుద్ధంగా, దోరజామ పండులా ముద్దుగా వుంది. ఎం.ఏ సైకాలజీ పూర్తిచేసి పి.హెచ్.డి చేస్తూ వుందట. మొగలి పువ్వులాంటి శరీరచ్ఛాయ. ఎక్వేరియంలో మెరిసే చేపల్లాంటి కళ్ళు. వాజూకుగ్గా, పూలతీగలా వుంటుంది. పేరు వీణ.

ఆటో రిక్షాలో ముగ్గురూ ఇంటికి వచ్చారు. శివరావు రెండు గదులు చూపించి, వాళ్ళు స్థిర పడ్డాక ఆఫీసుకు బయలుదేరాడు. భీమారావు ఆశ్చర్యంగా శివరావును చూసి అన్నాడు.

"ఏమిటోయ్? ఆఫీసుకా? మేం వున్న ఈ పదిరోజులూ నువ్వు ఆఫీసుకు వెళ్ళడమే?... బాగుంది... వెళ్ళు... వెళ్ళు... ఈ పది రోజులు నువ్వు సెలవులో వున్నావ్?..."

"పదిరోజులు సెలవా?... మా ఆఫీసు సంగతి తెలిసే మాట్లాడుతున్నావా?..." శివరావు అన్నాడు.

"ఏం స్పెషలా? నీ సెలవు సంగతి నా కొదిలేసి ఇంట్లోనే వుండు... మీ వదిన ఏదో పెద్ద పనిమీద వచ్చిందని మర్చిపోకు... నేను మా పార్టీ పని చూసుకోవాలి ఈ పదిరోజులూ. నీ దారిన నువ్వు పోతే ఎట్లా?.... నేను మాట్లాడ్తా గాని. నువ్వెళ్ళు..."

భీమారావు మాటలకు ఎదురు చెప్పలేకపోయాడు శివరావు. స్వతహాగా భయస్తుడు. అందులో భీమారావు, ఆకారం అధికారం, చూసిన తర్వాత మాట్లాడే ధయిర్యం లేకపోయింది శివరావుకు.

ఆ రాత్రి మొదలైంది అసలు కథ.

శివరావుకు తొమ్మిది గంటలకు పడుకునే అలవాటు. వంటింట్లో మంచం వేసుకుని పడుకున్నాడు.

రాత్రి పది తరువాత శివరావు కోసం వాళ్ళ పార్టీ వాళ్ళొచ్చారు. ఏదో చర్చ జరుగుతోంది. ఆ గొడవతో శివరావుకు నిద్రరావడం లేదు.

"భీమారావుగారూ! ఏం చెయ్యమంటారు? ఎగస్పార్టీ వాడు. మన వర్కర్ పెళ్ళానికి సైగచేసాడు. వీళ్ళ పంపు దగ్గర ఇకిలించాడు. ఓ రోజు ఇంట్లో జొరబడ్డాడు. ఆ యాదకూతురు మనోడింటికి రాగానే చెప్పింది. ఈడెళ్ళి ఆడిమీద కలబడ్డాడు. కేసయింది... మన పార్టీ మీద దుమ్మెత్తిపోశాడు అవతలాడు... ఏం చేద్దామని అనుకుంటూ వుంటే...

చర్చలో పాల్గొంటున్న ఓ మనిషన్నాడు. వాడి మాట పూర్తికాకుండానే భీమారావు గొంతు బొంగురుగా వినిపించింది శివరావుకు.

"అద్వెందుకు బతకనిచ్చారు?..."

ఝల్లుమంది శివరావుకు. భీమారావుకు ప్రాణాలు తియ్యడం వెన్నతో పెట్టిందని ఇదివరకే తెలుసు... అయినా స్నేహితుడు కదా, అని ఇంట్లో వుండనిచ్చాడు.

టక్కున అతని ఆలోచనా దారాలు తెగిపోయాయి.

వంటింటి తలుపులు తెరుచుకున్నాయి. గుమ్మంలో ఏదో ఆకారం... గుర్తుపట్టాడు.... వీణ.

"శివరావ్... శివరావ్..." రహస్యంగా పిలిచింది.

"ఏమండీ!" మామూలుగా అన్నాడు శివరావు.

"హుష్! అరవకు..." రహస్యంగా అని దగ్గరగా వచ్చింది వీణ. శివరావు మంచం దగ్గరగా నిలబడింది.

"శివరావు! నాకో సాయం కావాలి... నువ్వు మంచివాడిలా బుద్ధిమంతుళ్ళా వున్నావు— అందుకే అడుగుతున్నా..."

శివరావుకు వీణతో ఎక్కువ పరిచయం లేదు. ఒకటి రెండు మాటలు మాత్రమే మాట్లాడాడు ప్రొద్దున్నించీ. వీణ అందగత్తె, విద్యాధికురాలు, పైగా ఫ్రెండు భీమారావు భార్య! ఇలా రాత్రి తన దగ్గరకు రావడం చిత్రంగా వుంది! వింతగా వుంది! అసహజంగా వుంది!

"శివరావ్!... నువ్వాశ్చర్యపోతున్నావ్ కదూ! తనకున్న స్నేహితులలో నీ అంత మంచివాడు లేడని భీమారావు ఎన్నిసార్లన్నాడు. నిన్ను చూడాలనిపించింది. భీమారావు దున్నపోతులాడివాడు. చింతమాను. పోతచెట్టు లాంటి నీలాటి నీటుగాడ్ని చూడాలనిపించింది...

చీకటి....

మార్దవంతో కూడిన గొంతుతో వీణ మాటలు. తెగింపు మాటలు.

దగ్గరగా వచ్చినప్పుడు మెత్తటి సువాసన 'గుమ్మ'న ఆమె దగ్గర. వణుకుతూ అడిగాడు శివరావు.

"అయితే మీకేం కావాలి?"

"నీ ముద్దు..."

గొంతులో ఏదో అడ్డుపడ్డట్టయింది శివరావుకు. కొన్ని క్షణాలు మెదడు పని చెయ్యలేదు.

"ముద్దా... ముద్దేకదా!... ముద్దొకటేనా..."

తడబడుతూ ఏదో అనబోయేంతలో, వీణ చటుక్కున వంగింది శివరావు మీదకు. మెత్తని శరీరం శివరావుకు తగలడంతో శరీరం బిగిసిపోయింది. వీణ మెత్తగా శివరావు పెదాలపై చిన్న ముద్దు పెట్టింది.

కొన్ని నిమిషాలకు గాని మామూలు మనిషి కాలేదు శివరావు. జరిగింది కలా నిజమా అన్న అనుమానం! అది మర్నాడు రాత్రి తీరిపోయింది!

భీమారావు తన మీటింగులో తమన్నాడు.

రాత్రి పదిన్నర.



### పని

"నువ్ జమీందారు గారింట్లో పని చేశావనేందుకు రుజువు ఏంటని?" శేఖ్ అడిగాడు సుబ్బయ్యని.

"జమీందారు పేరున్న సామాన్లు నా దగ్గర శానా వున్నాయండి. తెచ్చి చూపించమంటారా?" చెప్పాడు సుబ్బయ్య.

చాపురం నాగేశ్వరరావు (గద్వాల్)

వీణ, మళ్ళీ వచ్చింది. మెల్లిగా అంది— "శివా! నిన్న ఏమన్నావ్? ముద్దొక్కటేనా అనా. ఉదయించిన సూర్యుడు సిగ్గు వచ్చి వెనక్కు వెళ్ళిపోతాడా? చుక్కరున వళ్ళు కాలుస్తూ వెలిగిపోడా? ముద్దొకటేనా..."

మంచమ్మీద కూర్చుని శివరావు మీదకు వంగి అంటోంది. శివరావు చెవి భాగం 'జిల్లు' మని లాగేస్తోంది. మరోమారు వీణ శివరావును ముద్దుపెట్టుకుంది. పెనుతుఫానులో ఎండుటాకులా విలవిల్లాడిపోయాడు శివరావు.

రాత్రంతా నిద్రపోలేదు.... ఇది నిజం... వీణ రాత్రి వచ్చింది మళ్ళీ... ఇలా మళ్ళీ మళ్ళీ వస్తుందా? ఇలాగే ముద్దులు పెడుతుందా? నిన్నటికన్నా ఈ రోజు మరింత గట్టిగా, మరింత దగ్గరగా, మరింత వేడిగా... కాని ఎందుకు? భీమారావు మోటువాడనా? అదొకటేనా? నాలుగు గోడల మధ్య వున్న కట్టుబాట్లను ఇన్నాళ్ళూ తెగించలేదా? ఇప్పుడు అవకాశం రాగానే విజృంభిస్తోందా? భీమారావుకు తన మీదున్న నమ్మకాన్ని ఈవిడిలా వాడుకుంటోందా?

ఆలోచిస్తూన్న శివరావు ఎలక్ట్రిక్ షాక్ తిన్నవాడిలా అయిపోయాడు. భీమారావుకు ఇది తెలిస్తే! ఏం చేస్తాడు? కసాయిలాటి భీమారావుకు కల్లుతాగినట్టు, తేలుకుట్టినట్టు, పిచ్చి పట్టినట్టు అవదా? దాంతో ఒక వేటు న తనని చంపి, తనకున్న పలుకుబడితో మూడోకంటికి తెలీకుండా చేస్తాడా?

మూడో రోజు రాత్రి.

భీమారావు ఇంట్లోలేదు. ఈసారి సమావేశాలు ఎక్కడో ఏర్పాటు చేసుకున్నట్టున్నారు.

రాత్రి పది దాటింది.

ఉత్కంఠంతో, ఉద్వేగంతో, భయంతో, ఆశతో ఎదురు చూస్తూ శివరావు-పదిన్నర!!

వీణ రాలేదు... ఆరోజు... మరో రోజు...

పిచ్చెత్తిపోయింది శివరావుకు. తప్పించుకు తిరిగింది... భీమారావుతో ఏదో రహస్యంగా చెప్పి నవ్వుకుంటోంది... వీణ తనని వెర్రివెధవని చేసిందా?

ఆ అమమావం ఆ రాత్రి తీరిపోయింది.

రాత్రి పదిన్నరకు వీణ వచ్చింది. భీమారావు పార్టీ మీటింగుల కని ఎక్కడికో వెళ్ళాడు.

ఆవేశంగా వీణను అతుక్కుపోయాడు శివరావు. ఎంతలో ఎంత చనువు.

"భీమారావుకు తెలిస్తే చంపేస్తాడు... ఇద్దర్నీ..." కవ్విస్తూ అంది వీణ.

మంచులో కూరుకున్నట్టయింది శివరావుకు. దూరంగా జరిగాడు. దగ్గరగా వచ్చింది వీణ... మత్తుగా... సెక్సీగా...

"శివా! నీకా భయం అక్కర్లేదు... నే చూసుకుంటా..." భగ్గున కోరిక దావ వలంలా అంటుకుంది శివరావులో. వీణ శివరావు వెంట్రుకలతో ఆడుకుంటూ, ముఖం నిండా ముద్దులతో నింపి ఉక్కిరి బిక్కిరి చేసింది.

అంతుతెలీని అగాధంలో పడిపోతున్నట్లుగా వుంది శివరావుకు. శరీరం తేలికయిపోతున్నట్లు, హాయిగా, సుఖంగా

వుంది.

మిగిలిన నాలుగు పగళ్ళూ, రాత్రిళ్ళూ, ప్రపంచం మర్చిపోయాడు శివరావు. పదో రోజు!

భళ్ళున తెల్లారింది. కళ్ళు విప్పి చూశాడు. వీణ ప్రక్కనే వుంది. బద్ధకంగా పడుకుని వుంది. శివరావు మధురమైన అనుభవం క్షణంలో కాలకూట విషంలా మారింది.

ధడాల్న తలుపు తెరుచుకుంది!

ఎదురుగా భీమారావు!

భయంతో కెవ్వున అరిచాడు శివరావు— వీణను, భీమరావును మార్చి మార్చి చూస్తూ!

వీణ చటుక్కున లేచింది. నవ్వుతూ భీమారావును చూసింది. గదిదాటి వెళ్ళిపోయింది.

ఆ క్షణం నుంచి...

శివరావుకు క్షణమొక గండంగా... నిమిషమొక యుగంగా... గుండె 'ధడ్ ధడ్'లు డ్రమ్స్ బీట్స్‌లా. చెవులు చిల్లులు పడేట్టు చేసే 'జెట్' విమానాల హోరులా...

ఒక్కటే ఆశ్చర్యం... వీణ భయపడలేదేం? పైగా నవ్వింది? సాయంత్రంవరకు ఆ గది విడిచి రాలేదు శివరావు. చీకటి పడుతూ వుండగా భీమారావు వచ్చాడు.

'చీకట్లో కూర్చున్నావేంరా!... లే... లే... మేం వెళ్తున్నాం. స్టేషనుకు రావా ఏం...'' అన్నాడు. భీమారావు రాజకీయుడు. జరిగింది చూసిన తర్వాత ఇలా శాంతంగా వున్నాడంటే ఏదో పెద్ద ప్లానుమీదే వుండివుండాలి. వీణ భీమారావుకు ఏం చెప్పింది' పూర్తినేరం తనమీదే తోసేసి వుంటుంది. ఆడదాని అబద్ధం, కోటగోడలాంటింది.

సందేహిస్తూనే భీమారావుతో పాటు బయలుదేరాడు శివరావు. ఈసారి టాక్సీ!


భీమారావు ప్లాను తెలిసిపోయింది శివరావుకు.

టాక్సీలో గుట్టు చప్పుడు కాకుండా చంపేసి శవాన్ని ఎక్కడో పడేస్తాడన్నమాట.

వీణ నవ్వుతూ శివరావును చూసింది.

ప్రశాంతంగా సాగిపోతున్న తన

## భూమీ... ది గ్రేట్



సూర్యుడి ఉపరితలంలో భరించలేని ఉష్ణోగ్రత ఉంటుందనేది అందరికీ తెలిసిన విషయమే! ఇన్నాళ్ళూ... భూమి మధ్యభాగంలో ఉండే ఉష్ణోగ్రతకంటే సూర్యుడి ఉపరితలంమీద ఉండే ఉష్ణోగ్రత ఎక్కువగా ఉంటుందని అందరూ అనుకొంటూ వచ్చారు. అయితే అది నిజంకాదనీ... ఇన్నాళ్ళూ అనుకొంటున్నట్లు భూగోళం మధ్యభాగంలో 2700నుండి 3700 సెంటీగ్రేడ్ డిగ్రీలు కాకుండా 6880 సెంటీగ్రేడ్ డిగ్రీల ఉష్ణోగ్రత ఉంటుందని కాలిఫోర్నియా విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు తేల్చిచెప్పారు. మరి ఎప్పుడూ భూమిలోపలకు పోవడానికి పొరపాటునైనా కూడా ప్రయత్నించకండేం!

—జూపిటర్

జీవితానికి పుడిగుండంలా! అయితేనేం ఎంత మధురమైన సాంగత్యం...

ఆలోచనల్లోనే టాక్సీ ఎక్కాడు శివ రావు.

స్టేషను దగ్గర టాక్సీ ఆగడంతో ఆశ్చర్యపోయాడు.

రైలు స్టేషన్లోకి వెళ్ళారు— ముగ్గురూ!

రైలు వచ్చింది.

భీమారావు, వీణ తమ సీట్లలో కూర్చున్నారు.

నవ్వుతూ అన్నాడు భీమారావు.

"చాలా థ్యాంక్స్‌రా! మా ఆవిడ ఎక్స్‌పెరిమెంటు గ్రాండ్ సక్సెస్. నీలాటి భయస్థుడు, పిరికి సన్నాసి, ఎంత రంభలాంటి దొర్చినా చలించడని నిరూపించి, థీసిస్ రాయబోతోంది.


"సైకాలజీ రీసెర్చ్‌కు..." దీనికి రీసెర్చ్ అక్కర్లేదని నేను ముందే ఘంటా పథంగా చెప్పాను. వినలేదు. స్వయంగా ప్రయోగం చెయ్యాలని చెప్పింది... ముందే చెప్తే కంగారు పడ్తావని చెప్పలేదు..."

పిచ్చిపట్టిన వాడిలా చూస్తూండిపోయాడు శివరావు ఆ మాటలు విని.

వీణ శివరావు చేతిని తన చేతిలోకి తీసుకుని మెల్లిగా నొక్కి "థాంక్స్! శివ రావుగారూ!" అని భీమారావు చూడకుండా కన్నుకొట్టి "థాంక్యూ ఫర్ యువర్ కో ఆపరేషన్" అంది.

రైలు వెళ్ళిన అరగంటవరకు అక్కడే వుండిపోయాడు అయోమయంగా శివరావు.

❀



డిజైన్: కె. కృష్ణకుమారి (ఖమ్మం)